

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

19 డిసెంబర్ 2025 పేజీలు : 08

శుక్రవారం




# డబ్బు కట్టుకో.. బెల్టు పెట్టుకో..

కొత్త ప్రభుత్వం వచ్చింది.. కోటి ఆశలతో మద్యం ప్రియులు సంతోషంగా ఉన్నారని అనిపిస్తున్న సమయంలో నెల్లూరు జిల్లా ఎక్సైజ్ అధికారులు, కావలి ఎక్సైజ్ పోలీస్ అధికారులు బెల్ట్ షాపులను ప్రోత్సహిస్తూ మామూళ్లకు అలవాటు పడి చోద్యం చూస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. షాపును బట్టి మామూలు రేటు పెరుగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ఇంత జరుగుతున్న కావలి ఎక్సైజ్ అధికారులు, నెల్లూరు ఎక్సైజ్ సూపర్డెంట్, డిప్యూటీ కమిషనర్ అసిస్టెంట్ కమిషనర్‌లు ఎక్కడ పట్టించుకోకపోవడంతో బెల్ట్ షాపులు హవా జిల్లాలో, కావాలి ప్రాంతంలో జోరుగా సాగుతుంది. సీఎం చంద్రబాబు ఆలోచనలకు విధంగా నెల్లూరు జిల్లా ఎక్సైజ్ అధికారులు ఇది నిర్వహణ సాగించడంలో నిర్లక్ష్యం వహిస్తుండడంతో ఈ విషయంలో ఎన్డీఏ ప్రభుత్వానికి నెల్లూరు ఎక్సైజ్ అధికారులు అవినీతి మచ్చ చేస్తున్నట్లు పలువురు తీవ్ర విమర్శలు చేస్తున్నారు. ఇకనైనా రాష్ట్ర ఉన్నతాధికారులు జిల్లాలోని ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని ఎక్సైజ్ అధికారుల మావుళ్ళ మొత్తం నుంచి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు. విచ్చలవిడిగా సిండికేట్ ఒకటై బెల్ట్ షాపులు ఏర్పాటును జిల్లా ఎక్సైజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ ప్రతిష్టను దిగదర్చే జిల్లా ఎక్సైజ్ ఉన్నత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కావాలి ప్రాంతం ప్రజలు వేడుకుంటున్నారు. వివరాలు ఇలా వున్నాయి..

- కావలి ప్రాంతంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు
- ధర్మాత్ముల్లా కూర్చున్న ఎక్సైజ్ సూపర్డెంట్ డిప్యూటీ కమిషనర్
- కావలి ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్‌లో జరుగుతున్న తీరు ఇదీ!

**కావలి, మేజర్‌న్యూస్ :**

కావలి నియోజకవర్గంలో వైన్ షాపులు, బార్ల యజమానులు, ప్రజలు వారు వ్యాపారాలు చేస్తునంత కాలం ప్రజలు మద్యం సేవించినంత కాలం ప్రొరక్షన్ ఎక్సైజ్ కావలి శాఖలో ఒక అధికారి బెల్టు షాపుల్లో ప్రోత్సహిస్తూ నెలకు లక్షల్లో మామూళ్లు వసూలు చేస్తున్న విషయం సర్వత్రా విమర్శలు రేకిస్తోంది. ఏమిటి అని ప్రశ్నించిన వారిని పై అధికారులు కూడా మేము మనీ అందజేస్తున్నాం..

-మిగతా 2లో

కోవూరు నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి

# నిధులు కేటాయించండి

క్రీడాశాఖ మంత్రికి ఎమ్మెల్యే వేమిరెడ్డి వినతి



2లో..

కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశానికి

# వైసీపీ డుమ్మా

- క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరైన టిడిపి సభ్యులు
- మేయర్ స్రవంతి రాజీనామాకు సభ్యులు ఆమోదం
- ఇకనైనా సమావేశాలు ఎక్కువ జరపాలని ప్రతిపాదన
- ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్‌కు పలువురు సభ్యులు అభినందనలు



వివరాలు 8లో

పీఎం విశ్వకర్మ పథకం కింద

# 21.67 లక్షల దరఖాస్తులు




**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

ప్రధాన్ మంత్రి విశ్వకర్మ పథకం కింద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుంచి వచ్చిన 21.64 లక్షల దరఖాస్తుల్లో కేవలం 2.22 లక్షల దరఖాస్తులు మాత్రమే నమోదు అయిన మాట వాస్తవమేనా అని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు లోక్ సభలో గురువారం పీఎం విశ్వకర్మ పథకానికి సంబంధించి పలు అంశాలపై ఆరా తీశారు. ఈ పథకం సాంప్రదాయ వర్తక కళాకారులు, చేతివృత్తుల వారికి ఎలాంటి మద్దతు ఇస్తుందో తెలియజేయాలన్నారు. దరఖాస్తుదారులకు అందుబాటులో ఉన్న ప్రయోజనాలు, ఏపీ లోఈ పథకం అమలు చేసినప్పటి నుండి నమోదైన వ్యక్తులకు కలిగిన ప్రయోజనాలపై ఆరా తీశారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల శాఖ సహాయ మంత్రి సుశ్రీ శోభ కరంద్లజే సమాధానం ఇచ్చారు. 18 సాంప్రదాయ వృత్తుల కళాకారులు, చేతివృత్తుల వారికి తమ చేతులతో, పనిముట్లతో పనిచేసే వారికి పూర్తి స్థాయి సమగ్ర మద్దతు అందించడానికి పీఎం విశ్వకర్మ పథకం 17.09.2023న ప్రారంభించబడిందన్నారు. చేతి వృత్తుల వారిణి విశ్వకర్మలుగా గుర్తించడం ద్వారా వారి నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి, నైపుణ్యాల

-మిగతా 2లో

ప్రతి డివిజన్‌లో నీటి నాణ్యతను

# పరిశీలించాలి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :**

నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ వారాంతపు సమీక్ష సమావేశంలో భాగంగా ఇంజనీరింగ్ విభాగం వారితో గురువారం కమాండ్ కంట్రోల్ సెంటర్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ మాట్లాడుతూ.. ఈ నెల 13వ తారీఖున జరిగిన నేషనల్ లోక్ అదాలత్ కార్యక్రమంలో కొళాయి పన్నులు వసూళ్లు బాగా జరిగాయని ఇంజనీరింగ్ విభాగం వారిని ఈ సందర్భంగా అభినందించారు. ప్రతి వార్డులో తాగునీటి సరఫరా సమయంలో నీటి నాణ్యతను విధిగా పరీక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇంజనీరింగ్ సిబ్బంది, ఫిట్టర్లు లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈనెల 31 లోపు అనధికారికంగా ఉన్నటువంటి కొళాయిలను గుర్తించి, సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేయాలని అలాగే వాటిని రెగ్యులరైజేషన్ ప్రక్రియ పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఇంకా ఈ ఆర్థిక సంవత్సరం ముగింపుకు మూడు నెలలు మాత్రమే గడువు ఉందని కావున పై స్థాయి అధికారి నుంచి కిందిస్థాయి ఉద్యోగి వరకు కష్టపడి పనిచేసే అనుకున్న లక్ష్యం సాధించాలని

-మిగతా 2లో

మైపాడు బీచ్ సమగ్ర

# అభివృద్ధికి సహకరించండి

మంత్రి కందుల దుర్గేష్‌కు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ వినతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు జిల్లాకు తలమానికమైన అత్యంత ప్రజాదరణ పొందిన పర్యాటక ప్రాంతం మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధి చేసేందుకు సహకరించాలని కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌కి విన్నవించారు. ఈ మేరకు విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రితో భేటీ అయిన ఆమె మైపాడు బీచ్ అభివృద్ధిపై సుధీర్ఘంగా చర్చించారు. ఇందుకూరుపేట మండలంలో ఉన్న మైపాడు బీచ్‌కు 2004 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మైపాడు బీచ్‌లో పర్యాటక రిసార్టులు (హరిత రిసార్టులు)

-మిగతా 2లో

# కోవూరు నియోజకవర్గంలో క్రీడాభివృద్ధికి నిధులు కేటాయించండి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** కోవూరు నియోజకవర్గంలో మినీ స్టేడియంలు, ఆట స్థలాలు నిర్మించి క్రీడా అభివృద్ధికి సహకరించాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని మంత్రి కార్యాలయంలో మంత్రి రాంప్రసాద్ రెడ్డిని కలిసి కోవూరు నియోజకవర్గంలో క్రీడా రంగ పురోగతి, క్రీడాభివృద్ధికి చేపట్టాల్సిన కార్యకలాపాల గురించి చర్చించారు. కోవూరు నియోజకవర్గానికి సంబంధించి గతంలో మంజూరై అసంపూర్తిగా వున్న విడవలూరులో 50లక్షలతో చేపట్టిన ఎన్‌టిఆర్ క్రీడా వికాస కేంద్రం, 20లక్షలతో కొడవలూరులోని గిరిజన గురుకుల పాఠశాలలో స్టేడియం, ఆట స్థలాల నిర్మాణంలో జరుతున్న జాప్యాన్ని ఆమె మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా ఈ సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వినతిపత్రం అందజేశారు. ఇందుకూరు పేట మండల కేంద్రంలోని ఎంకెఆర్ హైస్కూల్ ప్రాంగణంలో క్రీడా ప్రాంగణ నిర్మాణానికి అనువైన 5.70 ఎకరాల భూమి అందుబాటులో ఉందని ఆమె మంత్రికి వివరించారు. ఇందుకూరుపేట మండల కేంద్రం అనేక ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలను కలిగి ఉండటమే కాకుండా, ఈ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో క్రీడాభిలాషులైన యువతను ఈ ప్రాంతంలో ప్రతిభావంతులైన యువకులు ఉన్నప్పటికీ, వారికి సరైన క్రీడా మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఇందుకూరుపేట మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేయడం వల్ల గ్రామీణ, తీరప్రాంత యువత క్రీడల్లో చురుగ్గా పాల్గొనడానికి, శారీరక దృఢత్వాన్ని పెంపొందించు కోవడానికి ఎంతో



దోహద పడుతుందన్నారు. ఇక్కడ 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్‌తో పాటు బాస్కెట్‌బాల్, వాలీబాల్, ఫుట్‌బాల్, ఖో-ఖో, కబడ్డీ తదితర క్రీడల కోసం ప్రత్యేక కోర్టులు, ఆటస్థలాలతో కూడిన ఒక సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని నిర్మించాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. 4కోట్ల అంచనా వ్యయంతో రూపొందించిన సమగ్ర ప్రణాళిక మంత్రి రాంప్రసాద్ రెడ్డికి అందజేశారు. తన ప్రతిపాదనను పరిశీలించి, గ్రామీణ, తీరప్రాంత యువతలో క్రీడా సంస్కృతిని ప్రోత్సహించడానికి, వారిలోని ప్రతిభను వెలికితీయడానికి సహకారం అందించాలని కోరారు. ఇందుకూరుపేట ఎంకెఆర్ హైస్కూల్ ఆవరణలో ఈ క్రీడా ప్రాంగణ నిర్మాణానికి 4కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేసి కోవూరు నియోజకవర్గ క్రీడాభివృయిద్ధి తోడ్పడాలని కోరారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారితో పాటు పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు వున్నారు.

# మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి సహకరించండి

*(మొదటి పేజీ తరువాయి)*

అభివృద్ధి చేయుటకు సుమారు ఎకరాలు 7.00 విస్తీర్ణంలో శంకుస్థాపన చేశారన్నారు. ఇందుకోసం స్థానిక గ్రామస్తుల నుండి భూమిని సేక రించి, వారికి ప్రత్యామ్నాయ భూమి కేటాయించారన్నారు. 2014 నుండి 2019 కాలంలో కేంద్ర మంత్రి ఎం.వెంకయ్య నాయుడు.. మైపాడు బీచ్ పర్యాటక మౌలిక వసతుల అభివృద్ధికి రూ.14 కోట్ల నిధులను మంజూ రు చేశారనీ చెప్పారు. దాంతోపాటు, వుడ్ కాటేజీలు, అదనపు వసతి గృహాలు, ఫంక్షన్ హాల్, ఇతర సౌకర్యాలు కల్పించారని చెప్పారు. అప్పట్లో ఇక్కడి హరిత రిసార్టులు రాష్ట్రంలోనే రెండవ అత్యధిక ఆదాయం సాధించిన పర్యాటక కేంద్రంగా నిలిచి, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించాయనీ వెల్లడించారు. మైపాడు బీచ్‌కు ఎస్‌పీఎస్ నెల్లూరు జిల్లా మాత్రమే కాకుండా, పరిసర జిల్లాలు, పొరుగు రాష్ట్రాల నుండి కూడా పర్యా టకులు వస్తుంటారనీ, అయితే 2019-2024 కాలంలో సరైన నిర్వహణ లేకపోవడం వల్ల పర్యాటక మౌలిక సదుపాయాలు తీవ్రమైన స్థాయిలో దెబ్బ తిన్నాయన్నారు. 2024 నాటికి అనేక హరిత రిసార్టులు శిథిలావస్థకు చేరి, ప్రజల భద్రతకు ముప్పుగా మారాయన్నారు. సాధారణ ఎన్నికల ముందు ఈ హరిత రిసార్టులను ఒక ప్రైవేట్ ఏజెన్సీకి అప్పగించగా.. ఆ ఏజెన్సీ 6-7 హరిత రిసార్టులను స్వాధీనం చేసుకొని కూడా సరైన నిర్వహణ చేయలేదనే ఆరోపణలు ఉన్నాయన్నారు. విద్యుత్ బిల్లులు చెల్లించకపోవడం వల్ల విద్యుత్ సరఫరా నిలిపివేయబడిన సంఘటనలు కూడా చోటుచేసుకు న్నాయనీ, ప్రస్తుత ప్రైవేట్ ఏజెన్సీ ఒప్పందాన్ని రద్దు చేసి, సమర్థవంతమైన అప్పగించాలని ప్రజల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని మంత్రికి తెలియ జేశారు. ప్రస్తుతం మైపాడు బీచ్‌ను పర్యావరణహితమైన, ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయుటకు సమగ్ర ప్రయత్నాలు జరుగుతు న్నాయనీ, నెల్లూరు-మైపాడు రహదారి (33 అడుగుల వెడల్పు) దాదాపు పూర్తయ్యే దశలో ఉందన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి పి4 విజన్‌కు అనుగుణంగా, సుమారు రూ.5 కోట్ల విలువైన పనులు కొనసాగుతు న్నాయనీ చెప్పారు. అదనంగా, నీటి ఆధారిత పర్యాటక కార్యకలాపాలు, వాటర్ స్పోర్ట్స్, జలమార్గాల అభివృద్ధి, సంప్రదాయ మత్స్యకారుల జీవనోపాధిని బలోపేతం చేసే మౌలిక వసతుల పనులు చేపట్టబడుతున్నా యన్నార. రహదారి ఇరువైపులా 50 చొప్పున వాణిజ్య దుకాణాల నిర్మాణం పూర్తయ్యిందనీ, ప్రైవేట్ రిసార్టుల ఏర్పాటుకు కూడా ప్రతిపాదనలు సిద్ధమ వుతున్నాయనీ, బ్లూ ఫ్లాగ్ సర్టిఫికేషన్ పొందేందుకు చర్యలు కొనసాగుతు న్నాయనీ వెల్లడించారు. అభివృద్ధి కార్యక్రమాలు, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ, ఉన్నత పర్యాటక ప్రమాణాల నిర్వహణ దృష్ట్యా, మైపాడు బీచ్‌లో హరిత రిసార్టులను నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రైవేట్ ఏజెన్సీతో ఉన్న ఒప్పందాన్ని రద్దు చేసి, సరైన నిర్వహణ, పరిశుభ్రత మరియు ప్రొఫెషనల్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీకి అప్పగించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే ప్రశాంతమ్మ విజ్ఞప్తులను పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్ మైపాడు బీచ్ సమగ్ర అభివృద్ధికి తప్పకుండా తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మంత్రితో భేటీలో పెన్నా డెల్టా చైర్మన్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, టీడీపీ నాయకులు వంశీ కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నలిశెట్టి ఆకస్మిక మృతి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణానికి చెందిన ప్రముఖ తెలుగుదేశం నాయకుడు, మాజీ ఉపమండ లాధ్యక్షుడు నలిశెట్టి శ్రీనయ్య(64) గురువారం ఉదయం గుండెపోటుకు గురై ఆకస్మికంగా మృతి చెందాడు. పట్టణంలోని జెఆర్‌పేటలో తన స్వగృహం లో శ్రీనయ్య తెల్లవారుఝామున గుండె నొప్పిగా ఉందని భార్యా బిడ్డలకు తెలుపగా వారు హుటాహుటిన స్తానిక ఓ ప్రవేటు హాస్పిటల్‌కు తరలించగా అక్కడి వైద్యులు పరిశీలించి మృతిచెందాడని నిర్ధారించగా మృతదేహాన్ని ఇంటికి తరలించారు. కుటుంబసభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించసాగారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు న్నారు. అత్యంత వివాదరహితుడుగా, మంచినాయకుడుగా పేరుగాంచిన శ్రీనయ్య గతంలో ఆత్మకూరు పంచాయతీపాలకవర్గ సభ్యులుగా, ఎంపిటిసి మెంబర్‌గా, ఆత్మకూరు ఉపమండాధ్యక్షుడుగా వ్యవహరించిన సీనియర్ నాయకుడు. సమాచారం అందగానే వివిద పార్టీలకు చెందిన నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధుమిత్రలు ఇంటివద్దకు చేరుకొని నివాళులర్పిం చారు. నలిశెట్టి మృతి పార్టీకి తీరనిలోటుగా శుభకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆకుటుంబానికి తమవంతుగా అండగా ఉంటామని పేర్కొన్నారు. ఆత్మ కూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మెన్ గొట్టిగుండాల బుజ్జిరెడ్డి, మాజీ శాసనసభ్యులు కొమ్మి లక్ష్మయ్యనాయుడు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ నలిశెట్టి శ్రీధర్, బిజెపి సీనియర్‌నాయకుడు, ఏఎంసి మాజీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు దావా పెంచలరావు, జిల్లా నాయకుడు చంద్రా వెంకట సుబ్బా నాయుడు, జిల్లా తెలుగుయువత ఉపాధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, మున్సిపల్ కౌన్సిలర్లు సూరా భాస్కర్‌రెడ్డి, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్య యాదవ్, మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, జిల్లా వైసిపి ఉపాధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి మెంబర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ వైసంచైర్మెన్ డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దోర్నాదుల సురేష్‌బాబు, మాజీ వార్డుమెంబర్ నలిశెట్టి శ్రీనివాసులు, మాజీ ఎంపిటిసి మెంబర్ పుచ్చలపల్లి రవీంద్రారెడ్డి, తెలుగుదేశం నాయకులు చల్లారవికుమార్‌రెడ్డి, తోట సందీప్, కరేటి హజరత్‌రెడ్డి, పెనుశిలనరశింహ స్వామి ఆలయ ఫెస్టివల్‌కమిటి మెంబర్ కిన్నెర నరశింహరావు, వైసిపి జిల్లా యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, వివిద పార్టీల నాయకులు, నలిశెట్టి బంధుమిత్రులు శ్రీనయ్య భౌతికఖాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. సాయంత్రం స్థానిక శ్మశానవాటికలో శ్రీనయ్య మృతదేహానికి అంతిమక్రియలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భారీగా జనాలు పాల్గొన్నారు.



### ప్రతి డివిజన్‌లో నీటి నాణ్యతను

# పరిశీలించాలి : కమిషనర్

*(మొదటి పేజీ తరువాయి)*

ఈ సందర్భంగా సిబ్బందిని కోరారు. నగరపాలక సంస్థకు చెల్లించవలసిన బకాయిలను సంబంధిత భవన యజమానికి తెలియజేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అలాగే గతవారం నుంచి ఈ వారం వరకు ఫిట్టర్ల వారీగా ఎన్ని అనధికారిక కుళాయిలను గుర్తించారో, రెగ్యులరైజేషన్ ఎన్ని పూర్తి చేశారని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈనెల డిసెంబరు 13వ తారీఖున జరిగిన నేషనల్ లోక్ అదాలత్ నందు బకాయిలను చెల్లించని భవన యజమానులు కోర్టు ద్వారా తదుపరి చర్యలు చేపట్టవలసిందిగా సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ టిపిఆర్‌ఓ వాసుబాబు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు శేషగిరిరావు, రహంతు జానీ, అనిల్ కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఆమెనిటీస్ కార్యదర్శులు, ఫిట్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

### పీఎం విశ్వకర్మ పథకం కింద

# 21.67 లక్షల దరఖాస్తులు

*(మొదటి పేజీ తరువాయి)*

పెంపుదల, వారి సామర్థ్యం, ఉత్పాదకత, ఉత్పత్తులు, సేవల నాణ్యతను మెరుగుపరచడానికి సంబంధిత అంశాల్లో తగిన శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. విశ్వకర్మల డిజిటల్ సాధికారతను ప్రోత్సహించ డానికి డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు, బ్రాండ్ ప్రమోషన్, మార్కెటింగ్ వంటి వాటికి మద్దతు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇక 15.12.2025 నాటికి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రధానమంత్రి విశ్వకర్మ కింద 21.67 లక్షల దరఖాస్తులు అందగా వాటిలో 2.23 లక్షల మంది లబ్ధిదారులు మూడు దశల ధృవీకరణ తర్వాత విజయవంతంగా నమోదు చేయబడ్డారనీ వివరించారు. అందులో 1,70,205 మందికి ట్రైనింగ్ ఇవ్వబడిందని చెప్పారు. 43,068 మందికి రుణాల మంజూరు, 66,738 మందికి పనిముట్లు అందజేసినట్లు వెల్లడించారు.

# డబ్బు పెట్టుకో.. బెల్టు పెట్టుకో..

*(మొదటి పేజీ తరువాయి)*



కాబట్టి మాకు మెనీ అవకాశాలు ఉన్నాయి.. మీరు ఏమి మమ్మల్ని చేయలేరు.. ఏమైనా చేసుకోండి.. అంటూ ఒక అధికారి చిందులేస్తున్న వైనం. కావలి పట్టణంలోని ఈ అధికారి కొంతమంది వైన్ షాపు యజమానులతో జతకట్టి వారి వైన్ షాపులకి మాత్రమే ప్రతిరోజు బెల్ట్ షాపులు వ్యాపారం చేసుకోవడానికి తను లైసెన్స్ ఇవ్వడం వారి దగ్గర నుంచి లక్షల్లో డబ్బులు వసూలు చేసుకోవడం అంతేకాకుండా ఈ అధికారి ప్రభుత్వ పథకం పీ-4 అనే పథకంకి తానేదో డబ్బులు ఇచ్చి పేదవారికి నెట్టు వలన సహాయం చేసినట్లు ఎమ్మెల్యే దగ్గర పేపర్లో ఫోటోల కు ఫోజులు ఇవ్వడం మనం చూసాం. తను వైన్ షాపుల దగ్గర సుమారు పదివేల నుంచి డబ్బులు వసూలు చేసినట్లు సమాచారం. ఈ డబ్బులు వేలల్లో లక్షల్లో వసూలు చేసి కొంత మాత్రమే ఖర్చు చేసి ఈ తోపుడుబండ్లను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ద్వారా ఏదో బిఫోర్ కింద సహాయం చేస్తున్నట్లు వారికి తప్పుడు సమాచారాన్ని ఇవ్వడం కూడా చూసాం. కావలిలో రోజురోజుకీ ఈ అధికారి ఆగడాలు మితి పోతున్నాయి. వీరిపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని ప్రజలు, ప్రజా సంఘాలు, కొంతమంది వైన్స్ యజమానులు కూడా కోరుతున్నట్లు సమాచారం. సీఎం చంద్రబాబు అవినీతి రహిత పాలన అందించాలని చూస్తుంటే ఇలాంటి అధికారుల వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తూ, ప్రభుత్వ కీర్తికి తూట్లు పొడుస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. కాబట్టి ఉన్నతాధికారు, సిబిఐ, విజిలెన్స్ అధికారులు స్పందించి ఈ విషయంపై సమగ్ర విచారణ




జరిపించి అసలు ఈ కావలి డివిజన్లో ఎక్సైజ్ అండ్ ప్రొవిషన్ శాఖకు ఎక్కడెక్కడ అయితే వైన్ షాపులు, బార్లు లకు పర్మిషన్ ఇచ్చారో అక్కడ ఏమి అవినీతి జరుగుతుందో పూర్తిగా విచారణ చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# వీఎస్‌యూలో డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్ ప్రారంభం




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో ఆధునిక సాంకేతిక విద్యను మరింత బలోపేతం చేసే దిశగా కీలక ముందడుగు పడింది. విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న 'డ్రోన్ టెక్నాలజీ' వర్క్‌షాప్ నాలుగవ రోజున, కంప్యూటర్ సైన్స్ విభాగంలో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్‌ను విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు గురువారం అధికారికంగా ప్రారంభించారు. ఈ డ్రోన్ టెక్నాలజీ ల్యాబ్‌ను కేంద్ర ప్రభుత్వ 'పిఎం-ఉష' పథకం కింద మంజూరైన నిధులతో ఏర్పాటు చేశారు. సుమారు రూ.2.5 లక్షల వ్యయంతో డ్రోన్ల అసెంబ్లింగ్‌కు అవసరమైన విడిభాగాలతో ఆరు సెట్ల కిట్లను ల్యాబ్‌లో అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనివల్ల విద్యార్థులు డ్రోన్ నిర్మాణం, అసెంబ్లింగ్, నిర్వహణ వంటి అంశాల్లో ప్రాయోగిక అనుభవాన్ని పొందనున్నారు. ఈ ల్యాబ్‌కు ప్రొఫెసర్ అందే ప్రసాద్ కోఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. వర్క్‌షాప్‌లో భాగంగా నాలుగవ రోజు విద్యార్థులకు 'డ్రోన్ కాలిబ్రేషన్' అంశంపై ప్రత్యేక అవగాహన కల్పించారు. డ్రోన్ గాలిలో స్థిరంగా ఎగరడం, దిశా నిర్దేశక వ్యవస్థలు ఖచ్చితంగా పనిచేయడం, సెన్సార్ల పనితీరును మెరుగుపరచడం కోసం కాలిబ్రేషన్ ఎంత కీలకమో నిపుణులు వివరించారు. ప్రాక్టికల్ శిక్షణతో పాటు సాంకేతిక అంశాలపై సవివరంగా అవగాహన అందించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య అల్లం శ్రీనివాసరావు మాట్లాడుతూ.. విద్యార్థుల ఉపాధి అవకాశాలను పెంపొందించడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయం నూతన కోర్సులు, ఆధునిక ల్యాబ్‌ల ఏర్పాటు దిశగా ముందుకు సాగుతోందని తెలిపారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ డిజైన్ అండ్ మాన్యుఫ్యాక్చరింగ్ (ఐఐటి డిఎం), కర్నూలుతో త్వరలో అవగాహన ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు వెల్లడించారు. అలాగే 2026-27 విద్యా సంవత్సరం నుంచి డ్రోన్ టెక్నాలజీ (డీటీ), ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఒటి) విభాగాల్లో కొత్తగా ఎంఎస్సీ కోర్సును ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీఎంపీఎం ఉష- ఉష యాక్టివిటీ కోఆర్డినేటర్ కమ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ప్రొఫెసర్ అందే ప్రసాద్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, వీఎస్‌యూ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సీహెచ్ విజయ్, కో-కోఆర్డినేటర్లు డాక్టర్ మాలిగెల ఉస్సేనయ్య, డాక్టర్ జి.విజయలక్ష్మి, ప్రొఫెసర్ జి.విజయ ఆనంద్ కుమార్ బాబు, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, సాంకేతిక నిపుణులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అంతర్జాతీయ వినియోగదారుల వారోత్సవ కార్యక్రమాలు ప్రారంభం




**కావలి, మేజర్‌న్యూస్ :** అంతర్జాతీయ వినియోగదారుల వారోత్సవం డిసెంబర్ 24వ తేదీన జరగనున్నది ఆ క్రమంలో వారం రోజులపాటు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గురువారం కావలి జిల్లా పరిషత్ స్కూల్ ప్రాంగణంలో అంతర్జాతీయ వినియోగదారుల వారోత్సవ కార్యక్రమాన్ని కావలి డిప్యూటీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. ప్రతి వినియోగదారుడు కొలువు కొనుగోలుదారులు దగ్గరకి వెళ్ళినప్పుడు ఒక వస్తువు మనం కొనుగోలు చేసినప్పుడు ఆ వస్తువు యొక్క తయారీ డేటు ఎక్స్పైర్ డేట్ని తప్పకుండా పరిశీలించాలని అలాగే కొన్న వస్తువుకి సరైన బిల్లును తీసుకోవాలని ఇదే ఆ వస్తువు ఆధారమని హాజరైన రేషన్ డీలర్లు విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. అలాగే కావలి తూనికల కొలతల శాఖ అధికారి మోహన్ మాట్లాడుతూ.. వినియోగదారులు తూనికల కొలతలు ఏమైనా మోసాలు జరిగితే సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని లేకపోతే టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేస్తే వారిపై చర్యలు తీసుకుంటామని ఎలక్ట్రానిక్ ఖాతాల్లో మోసాలు జరిగితే కూడా వినియోగదారుల ఫోరంలో న్యాయం పొందవచ్చునని తెలిపారు. అలాగే కావలి ఎంఈఓ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. వినియోగదారులు ప్రతి ఒక్కరు తమ పిల్లలు వారి గృహాలకు వెళ్ళినప్పుడు తల్లిదండ్రులకు, తూనికల్లో కొలతలు, వస్తువులు కొన్నప్పుడు బిల్లును నాణ్యతను పరిశీలించుకోవాలని తల్లిదండ్రులకు తప్పని సరిగా ఈ విషయాలు తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి విజయలక్ష్మి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పిడి, విద్యార్థులు, డీలర్లు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో 'పాత్ర చిత్రణ-సంభాషణ' నైపుణ్యాలపై శిక్షణ




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో, పీఎం-ఉషా పథకం ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న 12 రోజుల క్రియేటివ్ రైటింగ్, ప్రొఫెషనల్ కంటెంట్ డెవలప్‌మెంట్" శిక్షణా కార్యక్రమం మూడవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు పాత్ర చిత్రణ, సంభాషణ (క్యారెక్టరిజేషన్ అండ్ డైలాగ్) అంశంపై ప్రత్యేక శిక్షణ అందించారు. ఈ శిక్షణా కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్‌గా నెల్లూరు డికె ప్రభుత్వ మహిళా కళాశాల ఆంగ్ల అధ్యాపకురాలు తమన్నా ఎస్‌కె హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ.. కథనాల్లో పాత్రల నిర్మాణం ఎంతో కీలకమని, పాఠకుల మనసుల్లో నిలిచిపోయే పాత్రలను రూపొందించాలంటే వాటి నేపథ్యం, వ్యక్తిత్వ లక్షణాలు, భావోద్వేగాలు, ప్రేరణలను స్పష్టంగా ఆవిష్కరించాల్సిన అవసరం ఉందని వివరించారు. అలాగే సందర్భానుసారంగా సహజంగా ఉండే సంభాషణలే కథకు జీవం పోస్తాయని తెలిపారు. మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్ సెషన్‌లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు. వారు స్వయంగా కల్పిత పాత్రలను సృష్టించి, వివిధ సందర్భాలకు అనుగుణంగా సంభాషణలను రచించారు. అనంతరం 'పీర్ రివ్యూ' విధానంలో జంటలుగా ఏర్పడి, తాము రచించిన సంభాషణలను రోల్‌ప్లే రూపంలో ప్రదర్శించారు. ఈ ప్రక్రియ ద్వారా విద్యార్థుల్లో పరస్పర అభ్యాసం, సృజనాత్మక ఆలోచన, విమర్శనాత్మక దృక్పథం మరింత పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ బిఎస్ఎస్ భగవాన్, కో-కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. ప్రభాకర్, ఆంగ్ల శాఖ గెస్ట్ ఫ్యాకల్టీ సభ్యులు డాక్టర్ బి.శామ్యూల్ మార్క్స్ టి.పాల్ ఆర్మ్‌స్ట్రాంగ్, వి.భాగ్య జ్యోత్స్న తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో వృత్తిపరమైన రచనా నైపుణ్యాలను అభివృద్ధి చేయడమే ఈ శిక్షణా కార్యక్రమం ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు.

### వంద రోజుల ప్రణాళికను

## విద్యార్థులు సద్వినియోగం చేసుకోండి



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకు 100రోజుల ప్రణాళికను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ2, డి.సాయిప్రసాద్, ఎంపీడీవో ప్రసన్నకుమారి కోరారు. గురువారం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి వంద రోజులు యాక్షన్ ప్లాన్‌లో భాగంగా ఎంఈఓ-2 డి.సాయి ప్రసాద్, ఎంపీడీవో ప్రసన్న కుమారి సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు నిర్వహిస్తున్న మాథ్స్ పరీక్షను పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయినీలతో సమావేశం నిర్వహించి షైనింగ్ స్టార్స్, రైసింగ్ స్టార్స్, ఏ, బి, సి, డి గ్రేడ్స్, విద్యార్థినీలా పురోగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినిలతో మాట్లాడుతూ.. ఉత్తమ ఫలితాలకు పదో తరగతి 100 రోజుల ప్రణాళికను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినిలకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయునులు పాల్గొన్నారు.

## నూరు శాతం పన్నులు వసూలు చేయాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** పంచాయతీ కార్యదర్శులు వారి వారి పరిధిలోని నూరు శాతం అన్ని రకాల పనులకు సంబంధించి వసూలు చేయాలని డిపిఓ డి.వసుమతి తెలిపారు. గురువారం వింజమూరు మండల పరిషత్ కార్యాలయావరణంలోకలిగిరి కొండాపురం దుత్తలూరు వింజమూరు వరికుంటపాడు మండలాలకు సంబంధించిన పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు సర్వేయర్లు డిజిటల్ అసిస్టెంట్లు ఇంజనీరింగ్ అసిస్టెంట్‌తో కలిసి స్వామిత సర్వేపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్వే బృందాలు పంచాయతీ కార్యదర్శి సమన్వయకర్తగా పంచాయతీ పరిధిలో సర్వే, మ్యాపింగ్‌కు సంబంధించిన అన్ని కార్యక్రమాలను నిర్వహించాలన్నారు గృహ మదింపు రిజిస్టర్ పూర్తిగా నవీకరించడానికి నిర్ధారించడం జరుగుతుందన్నారు. గ్రామసభ, పంచాయతీ సమావేశాలు సంబంధిత తీర్మానాలు నోటీసులను భద్రపరచాలన్నారు. గ్రామస్తులతో సమావేశమై ఆస్తి యజమానులతో సమన్వయం స్వామిత రిజిస్ట్రేషన్ నమోదు చేయడం జరుగుతుందన్నారు అలాగే పంచాయతీ కార్యదర్శితో విఆర్ఓ గ్రామంలో కలిసి గ్రామంలో, విస్తరించిన సరిహద్దులను గుర్తించాలన్నారు. సర్వే బృందాలు బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిఎల్‌పిఓ వెంకటరమణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి డిప్యూటీ ఎంపీడీవోలు చంద్రశేఖర్ రవిచంద్ర శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శులు వీఆర్వోలు డిజిటల్‌అసిస్టెంట్లు సర్వేయర్లు తదితరులు ఉన్నారు.

## మర్రిపాడు స్టేషన్‌ను డీఎస్పీ తనిఖీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను ఆత్మకూరు డీఎస్పీ కె.వేణుగోపాల్ గురువారం తనిఖీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు సలహాలు ఇచ్చారు. స్టేషన్ ప్రాంగణాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాలపై దృష్టి సారించి నివారణ చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో దొంగతనాలకు తావివ్వకుండా కస్తీలు నిర్వహించి ప్రజలకు అందుబాటులో ఉండాలని వివరించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయన వెంట ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ గంగాధర్ మర్రిపాడు ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# తిరుపతి వద్దు నెల్లూరు జిల్లాలో సైదాపురం ఉండాలి : జేఏసీ




**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండలంను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలంటు తిరుపతి జిల్లాలోకి కలపొద్దు అంటూ జేఏసీగా చేపట్టిన రిలే దీక్షలు గురువారంకు మూడో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సుధాకర్ రమణయ్య, జనసేన పార్టీ మండలం నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్, షేక్ షరీఫ్‌లు మద్దతిచ్చారు. ఈ సందర్భంగా వారికి జేఏసీ కన్వీనర్ డిపి పోలయ్య నెల్లూరు జిల్లాలో సైదాపురం మండలం కొనసాగించా లంటూ జరుగుతున్న పోరుకు మద్దతు ఇవ్వడం జేఏసీ స్వాగతం పలికారు. సైదాపురంను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని జేఏసీగా చేపడుతున్న రిలే దీక్షలను ఉద్దేశించి జనసేన మండలం నాయకులు చింతలపల్లి రవీంద్రనాథ్ మాట్లాడుతూ.. సామాన్య ప్రజలు కర్షకులు కార్మికులు వికలాంగులు తిరుపతి జిల్లా కేంద్రానికి వెళ్లాలంటే 160 కిలో మీటర్ల దూరంలో వుంటుంది కాబట్టి 40 కిలో మీటర్ల దూరంలో నెల్లూరు జిల్లా కేంద్రం ఉంటే తిరుపతి జిల్లాలో కలపటం ప్రజలను ఇబ్బందుల్లో నెట్టేయడమేనని ప్రభుత్వం పునరాలోచన చేసి మూడు మండలాలు సైదాపురం రాపూరు కలువాయి మండలాలు నెల్లూరు జిల్లాలో ఉంచుతున్నట్లు ప్రకటించాలని ప్రభుత్వాన్ని కోరారు. పూలే టీచర్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మా రవి మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉండాలని అన్ని జిల్లాలకు సెంటర్‌గా అమరావతి రాజధానిగా నిర్ణయించినప్పుడు నెల్లూరు జిల్లా కేంద్రానికి దగ్గరగా ఉన్న సైదాపురం, కలువాయి, రాపూరులో ఎందుకు కొనసాగించకూడదో ప్రభుత్వం ఆలోచించాలని ఆయన డిమాండ్ చేశారు. మంత్రుల కమిటీ తీసుకున్న జిల్లా మండలాల విభజనకు అనాలోచిత నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని మూడు జిల్లాలను నెల్లూరు జిల్లాలో కొనసాగించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జేఏసీ అధ్యక్షులు డిపి పోలయ్య మాట్లాడుతూ.. సైదాపురం, రాపూరు, కలువాయి మండలాలను నెల్లూరులో కొనసాగింపు కోసం శుక్రవారం సైదాపురం మండలం బంద్‌కు పిలుపు నిచ్చా మన్నారు. ఈ మూడు మండలాలను నెల్లూరు జిల్లాలో కొనసాగించలేని పరిస్థితుల్లో గూడూరును జిల్లా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో కన్వీనర్ ఎన్ గంగాధర్, షేక్ షఫీ హరన్, పూలే టీచర్ ఫెడరేషన్ ప్రధానకార్యదర్శి జివి రత్నం, యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎం.సోమయ్య, భాస్కర్, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు రమణయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

### భూములకు అసలు వారసులమైన

# మమ్మల్ని ఇబ్బంది పెడుతున్నారు..



- గోపన్నపాలెం గ్రామంలో బ్రాహ్మణ కుటుంబం ఆవేదన
- తమకు న్యాయం చేయాలంటు కలెక్టర్‌కు ఫిర్యాదు

**జలదంకి, మేజర్‌న్యూస్ :** మండలంలోని గోపన్నపాలెం గ్రామంలో మాకు ఉన్న వారసత్వం భూముల విషయంలో కొంతమంది కాజేసేందుకు కుట్రలు పన్ని దౌర్జన్యానికి దిగుతున్నారని అదే గ్రామంలో గతంలో నివాసం ఉన్న బ్రాహ్మణ కుటుంబం తమ ఆవేదనను తెలియజేశారు. బాధితుడు దుర్జటి సుబ్రహ్మణ్యం అతని సతీమణి మాట్లాడుతూ.. తాము గతంలో గోపన్న పాలెం గ్రామంలో నివాసం ఉండేవారు వాళ్ళం అన్నారు. తమకు గ్రామంలో 80 ఎకరాలు భూమి ఉండేది అన్నారు. ఆ భూమిలో 65 ఎకరాల భూమిని ఇతరులకు అమ్మడం జరిగిందన్నారు. ప్రస్తుతం గ్రామంలో మిగిలిన 15 ఎకరాలతోపాటు సొంత ఇల్లు కూడా ఉందని అన్నారు. ఈ క్రమంలో మా చిన్నాన్నకు కొంత పొలం సాగు చేసుకోమని ఇవ్వడం జరిగిందన్నారు. అయితే మా చిన్నాన్న 1986లో కుమార్తె హైమావతి పెళ్లి ఖర్చులకోసం మా అనుమతితో సర్వే నెంబర్ 1921/2లో 1.5 ఎకరాల భూమిని ఏటుకూరి మల్లయ్య కు అగ్రిమెంట్ ద్వారా అమ్మడం జరిగిందన్నారు. ప్రస్తుతం మల్లయ్య ఆ భూమి పొజిషన్లో ఉన్నారని తెలిపారు. ప్రస్తుతం మా చిన్నాన్న కుమార్తె హైమావతి హెల్త్ పరిస్థితి సక్రమంగా లేదు ఆమెతో వేరే గ్రామస్తులు పుల్లయ్య నాయుడు, బొల్లినేని వెంకటేశ్వర్లు నాయుడు 2021లో మేము కొనుగోలు చేశామంటూ అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. మా అనుమతితో మా చిన్నాన్న ఏటుకూరి మల్లయ్యకు భూమిని అమ్మితే ప్రస్తుతం మల్లయ్యను ఆ భూమిలోకి రాణి కుండా చూడాలని కొంతమంది ప్రయత్నిస్తున్నారు. మల్లయ్య భూమిని కాజేసేందుకు పుల్లయ్య నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడులు తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సదరు వ్యక్తులైనటువంటి పుల్లయ్య నాయుడు, వెంకటేశ్వర్లు నాయుడులు ఆ భూమిని ఆక్రమించుకునేందుకు గ్రామంలో దౌర్జన్యానికి పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని వాపోయారు. ఈ విషయంపై సంబంధిత జిల్లా కలెక్టర్కు కూడా తాము ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ భూ సమస్యపై అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

# బౌద్ధ దమ్మ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** అంబేద్కర్ ధర్మ పోరాట సమితి ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన నెల్లూరులోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో జరిగే అంబేద్కర్ బౌద్ధ దమ్మ స్వీకార కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ధర్మ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ఇంగిలాల రామచంద్రరావు తెలిపారు. గురువారం వింజమూరులో అంబేద్కర్ ధర్మ పోరాట సమితి నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా బౌద్ధ దమ్మ స్వీకరణ కార్యక్రమం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబేద్కర్ ధర్మ పోరాట సమితి 30 వసంతాల మహాసభ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున దళిత బహుజనులు పాల్గొని అంబేద్కర్ బౌద్ధ దమ్మ ను స్వీకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏడీపీఎస్ నాయకులు గుజ్జు చెన్నయ్య ఇతర నాయకుల తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాసన, పఠన సామాద్యాల పరిశీలన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** విద్యార్థుల అభ్యాసన పఠన సమర్థులను ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి తోట శ్రీనివాసులు పరిశీలించారు. గురువారం శకునాలపల్లి ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అన్ని తరగతుల విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలను పరిశీలించారు. తరువాత ఎఫ్ఎల్ఎన్ 75 రోజుల ప్రణాళికను పరిశీలిస్తూ అభ్యసన, పఠన సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక రెమిడీయల్ తరగతులు నిర్వహిస్తూ విద్యార్థుల సామర్థ్యాలు తోటి విద్యార్థులతో సమానంగా ఉండే విధంగా చూడాలని తెలియజేశారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నబడి భోజనంను పరిశీలిస్తూ మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాన్ని రుచి చూసి సంతృప్తి చెంది మధ్యాహ్న భోజన నిర్వాహకులను అభినందించారు. హెూలిస్టిక్ కార్డ్స్, అసెస్మెంట్ బుక్ లెట్స్ ఎప్పటికప్పుడు అప్డేటెడ్‌గా ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు నరసింహులు పాల్గొన్నారు.

## నిమ్మ రైతులకు అవగాహన సదస్సు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని చాగనం పంచాయతీ పరిధిలో నిమ్మ రైతులకు కిసాన్ గోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పెరియావరం నిమ్మ శాస్త్రవేత్త డాక్టర్ తిరుపాల్, హెచ్ఓ ఆనంద్ వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అయితే ముఖ్యంగా నిమ్మలోవచ్చు చీడ పీడ సమస్యలు వాటి నివారణ చర్యలు పూత దశలో, పిందె దశలో, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి కూలం కుశంగా రైతులతో చర్చించడం జరిగింది. అలానే నిమ్మలోవచ్చు వెలక్కాయ తెగులు, చెక్కెర తెగులు, బూజు తెగులు, రసం పీల్చు పురుగులు, మొదలైన వాటి గురించి నివారణ చర్యలు గురించి వాటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి స్పష్టంగా రైతులకు అవగాహన కల్పించుట జరిగిందని మండల వ్యవసాయ అధికారి హైమావతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రికల్చర్ బృందం, నిమ్మ రైతులు గ్రామ సర్పంచ్, వీర రాఘవరెడ్డి జయ రాఘవరెడ్డి ఇదితరులు పాల్గొన్నారు.

## సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన



**కావలి, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కావలి పట్టణ వ్యాపారస్తులుతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ.. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధంపై అన్ని రకముల వ్యాపార సముదాయాల అసోసియేషన్ సభ్యులతో తక్షణమే మీ వ్యాపార సముదాయాలలో వినియోగిస్తున్న, అమ్ముతున్న సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించాలని వారికి తెలిపారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ పై కాలుష్యం ప్రభావం చూపుతుందని ప్రజలు, జంతువులు అన్ని విధాలుగా ఇబ్బందులకు గురై వ్యాధులు ప్రబలే అవకాశం, ప్రాణ నష్టం జరిగే అవకాశం ఉన్నందున వీటిని తప్పకుండా నిషేధించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ ఎండి.బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# నర్రవాడ - కొత్తపేట రోడ్డుకు 2.95 కోట్లు నిధులు

## కూటమి సుపరిపాలన ప్రభంజనం : మేకపాటి మాల్యాద్రి నాయుడు



**దుత్తలూరు/వింజమూరు, మేజర్‌న్యూస్ :** నర్రవాడ కొత్తపేట వరకు రోడ్డు నిర్మాణానికి 2.95 కోట్లు నిధులు మంజూరైనట్లు భారతీయ జనతా పార్టీ నెల్లూరు జిల్లా కిసాన్ మోర్చా మాజీ ఉపాధ్యక్షులు మేకపాటి మాల్యాద్రి నాయుడు తెలిపారు. గురువారం నర్రవాడలో పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం ఏర్పడి 18నెలలు కావస్తున్న సందర్భంగా ఉదయగిరి నియోజకవర్గంలో దుత్తలూరు మండలాన్ని సంక్షేమం అభివృద్ధి వైపు పరుగులు పెట్టిస్తూ ప్రజలకు సంతృప్తి పాలనను ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అందిస్తున్నారని వారు తెలియజేశారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకుఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నర్రవాడ కొత్తపేట రోడ్డుకు 2.95కోట్లు రూపాయలు నిధులను మంజూరు చేయించారు. ఉదయగిరి నియోజకవర్గ ప్రజల ఆశయాలను చిగురింప చేస్తున్నారని వారి వెల్లడించారు. ప్రతిపక్ష నేతల అంచనాలకు అందకుండా సంక్షేమం అభివృద్ధి సమయపాలన ప్రజల వద్దకే పాలన సాగిస్తుండటంతో ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు కాకర్ల సురేష్ని గ్రామాలలో కర్పూర హారతులతో దీవెనలు ఇస్తున్నారని వారు ఆశాభవం వ్యక్తం చేశారు. ఉదయగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో గ్రామీణ ప్రాంతాలలో అభివృద్ధికి శ్రీకారం కాకర్ల మార్కును సంపాదించుకున్నారు. నియోజకవర్గంలో అనూహ్యామైన మార్పులు తీసుకు వచ్చిన ఘనత కాకర్ల సురేష్‌దేనని మేకపాటి తెలిపారు.

# గంజాయిని వదలండి మీ జీవితలను కాపాడుకోండి



- గంజాయి వల్ల ఆరోగ్యం, కుటుంబం, సమాజం అంధకారం అవుతుంది
- గంజాయి రహిత నెల్లూరుని చూద్దాం..
- జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** గంజాయి వల్ల కలిగే నష్టాలను యువతకు అవగాహన కల్పిస్తూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ జనసైనికుడు వర్షన్ ఆధ్వర్యంలో గంజాయి వద్దు బ్రో జీవితం ముద్దు బ్రో.. ఫ్లకార్డులతో యువతతో డిజిటల్ క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువత సరదాల కోసం గంజా వ్యసనాలకు లోను కావద్దనీ, మత్తు పదార్థాలు వాడితే జీవితం అంధకారం అవుతుందని వాటి బదులు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చెప్పినట్లుగా మార్షల్ లాంటివి ప్రాక్టీస్ చేస్తే మానసిక వికాసానికి తోడ్పడతాయని పిలుపునిచ్చారు. వందల కొద్ది గంజాయి నెల్లూరులో పట్టుబడుతున్న తరుణంలో పోలీసు యంత్రాంగం ఉక్కు పాదం మోపి గంజాయి అంతం చూస్తున్నది. అదేవిధంగా యువత కూడా స్వచ్ఛందంగా గంజాయి వాడకాన్ని, అమ్మకాన్ని అరికట్టే బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు. గంజాయి ఎక్కడ అమ్మినా ఎక్కడ వినియోగం జరుగుతున్న పోలీసులకు కాని, జనసేన పార్టీ సమాచారం అందించాలని కోరారు.

# గ్రామ అభివృద్ధికి సహకరించుకోండి : డీఎల్‌పీఓ



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ సర్పంచ్‌పై వచ్చిన ఫిర్యాదు మేరకు కావలి డిఎల్పిఓ వెంకట రమణ విచారణకు రావడం జరిగింది. సర్పంచ్ నిధులు దుర్వినియోగం చేశారంటూ గ్రామస్తులు ఫిర్యాదు చేయడంతో విచారణకు రావడం జరిగింది అన్నారు. గ్రామంలో అభివృద్ధి కుంటుపడిందని, ఒకరిపై ఒకరు అభియోగాలు మోపుకుంటూ గ్రామ అభివృద్ధిని పక్కకు పెట్టి, నిధులను దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా గ్రామ అభివృద్ధికి ఒకరికొకరు సహకరించుకొని అభివృద్ధి చేయాలనీ సూచించారు. లేని పక్షంలో నిధులను వెనక్కి తీసుకోవడం జరుగుతుందన్నారు. దీంతో ఇరు వర్గాల నుండి ఇక నుండి ఎలాంటి అభివృద్ధి నిరోధక పనులకు పూనుకోమని హామీ పత్రాలను రాసి ఇవ్వాల్సిందిగా తెలిపారు భవిష్యత్తులో జరగబోయే అభివృద్ధి కార్యక్రమాలను ఈవోపీఆర్డి ద్వారా జరుగుతాయి అన్నారు చెక్ పవర్ ఆయనకే ఉంది గనుక ఆయన ఆధ్వర్యంలోనే నిధులు ఖర్చు చేయడం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ముప్పూరు విజయలక్ష్మి రామయ్య బండి కృష్ణారెడ్డి పల్లా మధు జిలాని వీరయ్య పంచాయతీ సెక్రటరీ నరసింహారెడ్డిలు ఉన్నారు.

## కాలువల్లో కూడికలు తొలగించండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా గురువారం స్థానిక గ్రాండ్ ట్రంకు రోడ్డు మినర్వా గ్రాండ్ హెూటల్ పరిసర ప్రాంతాలలో జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత పనులను అధికారులతో కలిసి పర్యవేక్షించారు. స్థానిక ప్రాంతాలలో క్రమం తప్పకుండా అన్ని ప్రధాన కాలువలతో పాటు చిన్నపాటి డ్రైన్ కాలువలలో పూడికతీత పనులను చేపట్టి, రోడ్లపై సిల్ట్ లేకుండా ఎప్పటికప్పుడు తొలగించి వేయాలని సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, సిబ్బందికి పాల్గొన్నారు.

## పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు డాక్టర్ జనార్ధన్ ఆధ్వర్యంలో పల్స్ పోలియో కార్యక్రమం గురించి సమావేశం నిర్వహించబడింది ఈ సందర్భంగా డాక్టర్ జనార్ధన్ మాట్లాడుతూ.. ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం జరుగుతుందని మండలంలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో డ్రాప్స్ ఇవ్వడం జరుగుతుందని డాక్టర్ జనార్ధన్ తెలిపారు. మండలంలోని ప్రజలందరూ కూడా ఈ యొక్క పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ యొక్క కార్యక్రమానికి ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, అంగనవాడి కార్యకర్తలకు ఈ యొక్క పల్స్ పోలియో కార్యక్ర సమావేశం నిర్వహించడం జరిగిందని డాక్టర్ జనార్ధన్ తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సిహెచ్ఓ సొరకాయల శెట్టి, హెచ్‌వి జె.పద్మ, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్‌లు, ఆశా వర్కర్స్, అంగన్వాడి కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరులో వెర్టిగో కేసులు పెరుగుదల



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు మెడికవర్ హాస్పిటల్స్ ఈఎన్‌టి నిపుణుల హెచ్చరికల ప్రకారం, ఇటీవల యువతలో వెర్టిగో (తల తిరుగుడు) కేసులు గణనీయంగా పెరుగుతున్నాయని, గతంలో వృద్ధులకే పరిమితమైన వెర్టిగో, ఇప్పుడు జెన్-జెడ్, మిల్లేనియల్స్‌లో ఎక్కువగా కనిపిస్తోంది. ప్రధానంగా మితిమీరిన మొబైల్, ల్యాప్‌టాప్ వినియోగం, నిద్రలేమి, ఒత్తిడి, డీహైడ్రేషన్, తప్పుగా కూర్చునే భంగిమలు వల్ల ఇటువంటి సమస్యలు వస్తున్నాయని తెలిపారు. బిపిపివి సమస్య లోపలి చెవిలోని కణాలు కదలడం వల్ల కలిగే ఈ సమస్య వల్ల అకస్మాత్తుగా గది తిరుగుతున్నట్లు అనిపిస్తుంది అని తెలిపారు. వీటి ముఖ్య లక్షణాలు,అస్థిరంగా నడవడం, వాంతులు వచ్చే భావన, చెవిలో బరువు, పడుకున్నా లేచినా తల తిరగడంగా ఉంటుంది అన్నారు. డాక్టర్ నాగేంద్ర (ఈఎన్‌టి సీనియర్ కన్సల్టెంట్) సూచనల ప్రకారం, తల తిరగడాన్ని కేవలం అలసటగా భావించి నిర్లక్ష్యం చేయకూడదు అని, అత్యాధునిక పరీక్షలు మరియు కొన్ని సులభమైన తల కదలికల పద్ధతుల ద్వారా కేవలం ఒక్క సెషన్‌లోనే ఈ సమస్య నుండి ఉపశమనం పొందవచ్చు అని చెప్పారు.

### సీఐటీయూ అఖిల భారత మహాసభలను

## విజయవంతం చేయండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 31 నుంచి వచ్చే ఏడాది జనవరి 4వ తేదీ వరకు విశాఖపట్నంలో నిర్వహించే సీఐటీయూ అఖిలభారత మహాసభలను విజయ వంతం చేయాలని సీఐటీయూ నాయకులు కోడె రమణయ్య, గడ్డం నాగేశ్వరరావులు పేర్కొన్నారు. గురువారం బస్టాండ్ సెంటర్ లో కరపత్రాలు పంపిణి చేసి సభలకు ఆర్థిక సహాయం అభ్యర్ధించారు. ఐక్య పోరాటం అనే నినాదంతో దేశంలోని అన్ని సమరశీల పోరాటాల్లో సీఐటీయూ అగ్ర భాగాన ఉందన్నారు. 11 ఏళ్ల నుంచి కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేయడం దారుణమన్నారు. కార్పొరేట్ సంస్థలకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడ్ చట్టాలను అమల్లోకి తెచ్చి తీరని అన్యాయం చేసిందన్నారు. దేశంలోని కార్మిక సంఘాలన్నీ ఏకతాటిపైకొచ్చి హక్కుల కోసం పొరాడేందుకు. సహాసభలకు సిద్ధమైందన్నారు. ఈ మహాసభలకు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలోసీఐటీయూ నాయకులు, నాయబ్, రమణయ్య తిరుపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నాకు న్యాయం చేయండి బాబోయ్..

# దళిత గిరిజన మహిళ ఆవేదన

## దళిత గిరిజన మహిళ సమస్యను పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న అధికారులు



**సైదాపురం, మేజర్‌న్యూస్ :** సైదాపురం మండల కేంద్రంలోని పొదలకూరు పోవు రోడ్డు పక్కన ఉన్నటువంటి కాలనీలో గడ్డం పోలమ్మ అనే మహిళ గురువారం తాసిల్దార్ కార్యాలయం వద్ద పాత్రికేయుల వద్ద తన బాధను వెళ్ళబోస్తూ ఎన్నో ఏళ్ల నుండి నివసిస్తూ ఉంది. అయితే అనివాహక కారణాలవల్ల పూట గడవక బయట ప్రాంతాలకు వెళ్లడం వలన గడ్డం పోలమ్మ అనే మహిళ కు తెలియకుండా గడ్డం పోలమ్మ ఇంటి పక్కన ఓ లేఔట్ ఏర్పడడం వలన ఆ లేఔట్ కి సంబంధించిన ఓనర్ గడ్డం పోలమ్మ నా ఇంటి స్థలాన్ని కూడా కబ్జా చేయడం జరిగింది. ఆమె ఆవేదన వ్యక్తపరిచింది అనంతరం ఆమె కొంత కొంత దాచుకున్నటువంటి డబ్బుతో ఇల్లు కట్టుకునేందుకు ఏర్పాటు చేసుకున్న సామాగ్రిని వాటిని కూడా ధ్వంసం చేసి ఎటువంటి సమాచారం లేకుండా ఇంటి స్థలాన్ని ఆక్రమించడం జరిగిందని గడ్డం పోలమ్మ ఆవేదన వ్యక్తపరిచింది. అనంతరం తన ఇంటి స్థలాన్ని ఆక్రమణకు గురి అయిందని తెలుసుకున్న గడ్డం పోలమ్మ పలు మార్లు తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినప్పటికీ ఆమెకు న్యాయం జరగక జిల్లా కలెక్టరేట్ లో పిజిఆర్ఎస్‌లో కంప్లైంట్ చేయగా కనీసం గిరిజన యానాది కులానికి చెందిన మహిళకు న్యాయం జరగకపోవడం పట్ల పలువురు గ్రామ ప్రజలు విమర్శలు వెళ్ళుతున్నాయి. మన్నారపు సిద్దయ్య సర్పంచిగా ఉన్న హయాంలో సెటిల్మెంట్ పొలంను కొనుగోలు చేసి అక్కడే ఉన్నటువంటి ఇల్లు లేని వారికి స్థలాలు ఇప్పించడం జరిగిందని ఆ స్థలం గ్రామం కంఠం కింద ఉందని అయినప్పటికీ తాసిల్దార్ కార్యాలయానికి పలు మార్లు విన్నత పత్రం అందజేసి నాకు న్యాయం చేయండి అని అడగగా తాసిల్దార్ ఇది పంచాయతీ తరపున వారికి నోటీసులు పంపించండి తరువాత దాన్ని సర్వే చేసి న్యాయం చేస్తామని తెలిపారు. పిజిఆర్ఎస్‌లో కంప్లైంట్ ఇచ్చి 70రోజులుగా కవస్తున్న యానాది అనే చిన్న చూపుతో ఎవరు కూడా పట్టించుకోని పరిస్థితులు కనబడటం లేదని ఆమె తెలిపారు. ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి న్యాయం చేస్తారని ఆ యానాది గిరిజన మహిళ కోరుకుంటుంది.

# ఎఫ్‌డిఐకు వ్యతిరేకంగా భీమా ఉద్యోగుల నిరసన




**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆలిండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపుమేరకు గురువారం ఆత్మకూరు ఎల్ఐసి కార్యాలయం వద్ద మధ్యాహ్నం భోజన విరామసమయంలో ఎఫ్‌డిఐకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. భీమా రంగంలో 74శాతం నుండి 100శాతంకు ఎఫ్‌డిఐ పెంచడం, క్యాబినెట్ ఆమోదించడం సరికాదని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. భీమా రంగం అనేది ప్రతి పాలసీదారునికి నమ్మకమైన సంస్థ అని వారు తెలిపారు. పాలసీదారుల సొమ్ము భద్రతకోసం ఎల్ఐసి అనేది ఒక మంచి నమ్మకమైన సంస్థగా లాభాలబాటలో ఉన్న సంస్థగా కొనసాగుతుందన్నారు. అలాంటి సంస్థను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఎల్ఐసిలో వాటాలను నిలిపివేయాలని, భీమారంగంలో రిక్రూట్‌మెంట్ వెంటనే జరపాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో భీమా ఉద్యోగుల సంఘం కార్యదర్శి ఎస్.శ్యామ్‌ప్రభాకర్, అధ్యక్షుడు టి.రమేష్, జాయింట్‌సెక్రటరి ఎం.రమాదేవి, నందగోపాల్, కార్యాలయ సిబ్బంది, పాలసీదారులు, ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఈదురులో నారాయణ ఉచిత డెంటల్ వైద్య శిబిరం

**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని ఈదూరుగ్రామ సచివాలయంలో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో స్థానిక తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కోడూరు సాగునీటి సంఘం అధ్యక్షులు రాపర్ల మల్లికార్జున చౌదరి(బాబు నాయుడు) సహకారంతో డెంటల్ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఉచితంగా ఓపి సంప్రదింపులు పిప్పిపంటికి సిమెంట్ పెట్టుట గార పట్టిన పళ్ళను శుభ్రం చేయుట కదిలినమరియు పుచ్చిన పళ్ళను తొలగించుట ద్వారా చికిత్సలు జరిపారు. ఈ శిబిర ప్రారంభ కార్యక్రమంలో స్థానిక నేత బాబు నాయుడు మాట్లాడుతూ.. నారాయణ వైద్య సేవలు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుందని అన్నారు, గ్రామంలో పంటి నొప్పితో బాధపడేవారు చాలామంది ఉండడంతో ఈ వైద్య శిబిరం ద్వారా చికిత్సలు జరుపుకున్నారన్నారు. నారాయణ వైద్య సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు రావి అనిల్



చౌదరి సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి వెంపులూరు మనోహర్ క్రైతేపల్లి సుధీర్ తూపిలి సుధీర్ రెడ్డి పోలంరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డితోపాటు పిఆర్ఓ సురేష్ నారాయణ డెంటల్ వైద్యులు బి.అరుణశ్రీ, జి.దావూద్ ఐలోర, జీ.జాహ్నవి, జి.సునైని, టెక్నీషియల్ సిబ్బంది పాల్గొన్నారు.




# మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

**కావలి, మేజర్‌న్యూస్ :** మాదకద్రవ్యాల సేవించినా, రవాణా లేదా వ్యాపారం చేసినా వారి జీవితం నాశనం అవుతుందని కావలి ఒకటవ పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ యస్కె జమాల్ అహ్మద్ పేర్కొన్నారు. గురువారం స్థానిక వశిష్ఠ జూనియర్ కళాశాలలో మాదకద్రవ్య వ్యతిరేక పక్షోత్సవాలలో భాగంగా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. కళాశాల కరెస్పాండంట్ సురేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ జమాల్ అహ్మద్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలతో దొరికితే పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రముఖ వైద్యురాలు డాక్టర్ యస్వి లక్ష్మి నారాయణమ్మ మాట్లాడుతూ, సరదాగా మాదకద్రవ్యాల సేవించడం ప్రారంభిస్తే, అనారోగ్యంతో జీవత్సవంగా మారుతారని, వారి వలన తల్లిదండ్రులు, బంధువులు సమాజంలో ప్రతిష్టను కోల్పోతారన్నారు. న్యాయవాది ఐ.సాయిప్రసాద్ మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలు సేవించే వారు, రవాణా, వ్యాపారం చేసేవారిపై చట్టపరమైన శిక్షలను వివరించారు. జూనియర్ రెడ్‌క్రాస్ అడ్వైసర్ బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ.. ప్రతీ విద్యాసంస్థలో గంజాయి, డ్రగ్స్‌కు వ్యతిరేక అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయభాస్కర్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్లు పి.సాయి కుమార్, జి.హరనాథ్, బి.అభిసాగర్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## మర్రిపాడులో పల్స్ పోలియోపై అవగాహన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఈనెల 21వ తేదీ నుంచి మూడు రోజులపాటు నిర్వహించబడే పల్స్ పోలియో కార్యక్రమంపై వైద్యాధికారులు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో వైద్యాధికారులు గోపినాథ్, అమరసింహారెడ్డిలు మాట్లాడుతూ.. మర్రిపాడు వైద్యశాల పరిధిలోని ఐదు సంవత్సరాల లోపు పిల్లలు అందరికి 100శాతం టీకాలు వేయాలని అలాగే సంచార కుటుంబాలు మరియు హైరిస్క్ ఏరియా పట్ల వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఒక్క బిడ్డ కుడా మిస్ కాకుండా టీకాలు వేయాలని సిబ్బందికి అవాహన కల్పించి వారికి తాగు సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, స్వచ్ఛంద సేవ కార్యకర్తలు (వీఓఎల్) పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై శిక్షణ



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 21, 22, 23న జరుగు జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధికి సంబంధించిన గురువారం గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివ కల్పన వైద్య సిబ్బంది, ఆశాలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డ దగ్గర నుండి 5సంవత్సరాల లోపల పిల్లలు అందరికి పోలియో చుక్కలు వేయవలెను. పోలియో బూత్ నందు ఉండు నలుగురు టీమ్ మెంబెర్స్ ఉదయం 7గంటలనుండి సాయంత్రం 5గంటలవరకు బూత్ నందు ఉండవలెను. పోలియో వాక్సిన్ రాగానే వాక్సిన్ వయల్ మానిటర్ చూసుకొనవలెను. చుక్కలు వేసిన తర్వాత ఎడమ చేయి చిటికిన వేలికి మార్కింగ్ చేయవలెను అని వివరించారు. రెండవరోజు, మూడవరోజు ఆ నలుగురు మెంబెర్స్ రెండు టీమ్స్‌గా విడి పోయి టీమ్ ఏ, టీమ్ బీగా విడి పోయి ఇంటింటికి తిరిగి మార్కింగ్ చేయవలెను. మిస్సింగ్ పిల్లలకు అక్కడే పోలియో వాక్సిన్ వేయవలెను. ప్రతి ఒక్కరు ఈ పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం కంప్లీట్ చేయాలని తెలియజేశారు. కార్యక్రమంలో సిహెచ్ఓ శివకుమారి, ఆరోగ్య పర్యవేక్షకులు అంకమ్మ పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కమిటీ ఎన్నిక




**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు తాలూకా యూనిట్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నూతన కమిటీఎన్నికలు వింజమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఎన్నికలకు కొండాపురం కలిగిరి వింజమూరు మండల ప్రభుత్వ ఉద్యోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ జిఈఏ జిల్లా అధ్యక్షులు బసిరెడ్డి సుధాకర్ రెడ్డి,సిటీ అధ్యక్షులు కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి ఫనేంద్రబాబు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలను నిర్వహించారు వింజమూరు యూనిట్ అధ్యక్షులుగా ప్రత్యూష, అసోసియేట్ అధ్యక్షులుగా బి.శ్రీనివాసులురెడ్డి, ఏకగ్రీవంగా నియమితుయ్యారన్నారు. మిగతా సభ్యులు, 5 మంది ఉపాధ్యక్షులు, ఇద్దరు కార్యదర్శులు నలుగురు సంయుక్త కార్యదర్శులును కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూనిట్ అధ్యక్షులు ప్రత్యూష మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యలు, వారి భద్రత కొరకు, ప్రభుత్వం నుండి వచ్చే రాయితీల విషయంలో పోరాటం చేస్తామని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవోకే శ్రీనివాసరెడ్డి ప్రభుత్వ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

# టెన్త్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించాలి

- అధికారులు, హెడ్మాస్టర్లు చర్యలు తీసుకోవాలి
- జడ్పీ డిప్యూటీ సీఈఓ మోహన్‌రావు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పదవతరగతి పరిక్షల్లో విద్యార్థులు నూరుశాతం ఫలితాలు సాధించేలా ప్రత్యేకాధికారులు, ప్రధానోపాధ్యాయులు తమ వంతుగా చర్యలు తీసుకోవాలని, కృషి చేయాలని నెల్లూరు జిల్లాపరిషత్ డిప్యుటి సియివో మోహన్‌రావు సూచించారు. ఆయన గురువారం ఆత్మకూరులోని మండలపరిషత్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఆయా పాఠశాలల ప్రత్యేకాధికారులతో సమావేశం నిర్వహించి పాఠశాలల టెన్త్ విద్యార్థులు, వారి పరిస్థితి, తదితర అంశాల గురించి సమీక్షించారు. విద్యాజీవితంలో విద్యార్థులకు తొలి మెట్టుగా ఉన్న టెన్త్‌లో అందరూ శ్రద్దాసక్తులతో చదివి ఉత్తీర్ణ సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. పదవతరగతి విద్యార్థులకు 100రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు చిత్తశుద్ధిగా నిర్వహించాలని, ప్రత్యేకాధికారులు తరచూ పర్యవేక్షించాలని ఆయన సూచించారు. పాఠ్యాంశాల ఉపాధ్యాయుల కొరత ఉందా అని ఆయన అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎవరైనా గైర్హాజరవుతున్నారా, అలాంటి వారు ఉంటే వెంటనే వారి తల్లిదండ్రులతో చర్చించాలని ఆయన సూచించారు. విద్యార్థులను ప్రత్యేక కార్యక్రమంలో బాగా చదివించాలని, సందేహాలను నివృత్తి చేయాలని, ప్రత్యేకాధికారులు తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేయాలని మోహన్‌రావు సూచించారు. తాను కూడా తరచూ పాఠశాలలను, 100రోజుల ప్రత్యేక కార్యాక్రమాలను పరిశీలిస్తానని ఆయన పేర్కొన్నారు. పలువురు ప్రధానోపాధ్యాయులు తమ పాఠశాలల పదవతరగతి విద్యార్థుల పరిస్థితి గురించి వివరించారు. గత సంవత్సరం మండలంలోని 13పాఠశాలలకు సంబంధించి సగటు 88శాతం ఉత్తీర్ణత సాధించారని, ఈదపా నూరుశాతం లభించేందుకు తామంతా పట్టుదలగా ప్రత్యేకశ్రద్ధతో కృషి చేస్తామని ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపిడివో పి.రఫీఖాన్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, ఎంఈఓ2 చలపతి, మండలంలోని ఉన్నత పాఠశాలలకు ప్రత్యేకాధికారులుగా నియమితులైన పిఆర్ ఏఈ ఖాదర్‌మస్తాన్, ఎంఏవో కిషోర్‌బాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏయి, డిప్యుటి ఎంపిడివో, 13 ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లోనే

- పరీక్షలకు ప్రణాళిక అవసరం
- మర్రిపాడు తహసిల్దార్ అనిల్ కుమార్



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వం పదో తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి 2026 విద్యా సంవత్సరానికి వంద శాతం ఉత్తీర్ణత సాధనకు సిద్ధం చేసిన 100 రోజుల ప్రణాళికను విద్యార్థులు ఒక ప్రణాళికతో చదివితే విజయం ఖాయమని స్థానిక మండల తాసిల్దార్ అనిల్ కుమార్ యాదవ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయన గురువారం తనకు కేటాయించిన మండల పరిధిలోని కదిరినాయుడుపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్ ను పర్యవేక్షించారు. విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి స్కూల్ స్థితి గతులు విద్యార్థుల పఠణా శక్తిని అవలోకణం చేసుకొని వంద శాతం ఉత్తీర్ణతసాధనకు కృషి చేయగలరనే ధీమా వ్యక్తం చేశారు. అక్కడే విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేసి మధ్యాహ్నం భోజనం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ విద్యార్థి దశలో పదో తరగతి అత్యంత కీలకమని బంగారుభవితకు పునాదని ఉన్నత శిఖరాలు అధిరోహణకు తొలిమెట్టు. అలాంటి పదో తరగతి పరీక్షలు సమీపిస్తుండడంతో అధికారులు వంద శాతం ఉత్తీర్ణతసాధనకు ప్రత్యేక దృష్టి సారించడం శుభపరిణామం అన్నారు. 100 రోజుల ప్రణాళికన పాఠశాలల్లో అమలు చేస్తూ చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించడం విద్యార్థుల సందేహాలను నివృత్తిచేస్తూ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నామన్నారు. అన్ని ప్రభుత్వపాఠశాలల్లో వచ్చే ఏడాది పదో తరగతిలో మెరుగైనఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో డిసెంబర్ నుంచి మార్చి వరకు వంద రోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. మార్చి 15వ తేదీ వరకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలను ప్రకటించారు. ప్రతి రోజూఉదయం 8 నుంచి 9 వరకు రెమిడియల్ క్లాసులు, తరువాత 9.15 నుంచి సాయంత్ర 4 గంటల వరకు నాలుగుసబ్జెక్టుల బోధన ఉంటుంది. సాయంత్రం నాలుగు నుంచి ఐదు వరకు ప్రతి రోజూ ఒక సబ్జెక్టులో పరీక్ష నిర్వహిస్తారు. అందులో వచ్చిన మార్కులను ఆన్లైనన్ చేస్తారు. ఆమరుసటి రోజు ముందు రోజు చదవిన సబ్జెక్టుకు సంబంధించి పరీక్షలో వచ్చిన మార్కులపైన పునఃశ్చరణ తరగతులు ఉంటాయి. ఇలా ఐదు రోజులపాటు సెలవు దినాల్లో కూడా ప్రణాళిక అమలుచేస్తున్నారు. ఆయాసబ్జెక్టుల టీచర్లు విద్యార్థులకు ప్రత్యేక సూచనలు ఇస్తు గతంలో వచ్చిన ఫలితాలను బేరీజు వేసుకుని, మరింత మెరుగైన ఫలితాలసాధనకు ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారని విద్యార్థులు ప్రణాళికతో చదివితే పదింతల విజయం సాధిస్తారని తహసీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ తన అభిప్రాయం వ్యక్తం చేశారు.

# వెంకటాచలంలో ఎంఎస్ఎంఈపై అవగాహన కార్యక్రమం

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** వెంకటాచలం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంఎస్ఎంఈ (సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు)పై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొని, మండలంలోని డిగ్రీ పూర్తి చేసిన యువత, విద్యార్థులు, మహిళా పొదుపు సంఘాల సభ్యులు, చిరు వ్యాపారులకు ఎంఎస్ఎంఈల ద్వారా లభించే స్వయం ఉపాధి అవకాశాలపై వివరించారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎంఈ రిజిస్ట్రేషన్ విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం గురించి అవగాహన కల్పించారు. త్వరగా యూనిట్లు ప్రారంభించే వారికి సబ్సిడీతో కూడిన ప్రయోజనాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. యువత, 



మహిళలు, చిన్న వ్యాపారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా కసుమూరు గ్రామంలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) అవరణంలో మొక్కల నాటకం కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పచ్చదనం పెంపొందించడం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణం ఏర్పడుతుందని నేతలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పీఏసీఎస్ చైర్మన్ రావూరు రాధాకృష్ణమ నాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కట్టంరెడ్డి రాధాకృష్ణ రెడ్డి, ఎంపీడీఓ కల్పన, నాయకులు శ్రీనితరెడ్డి, లఘుసాని వెంకయ్య నాయుడు, బుర్ర శ్రీను, మందల మణి, ఆస్తోటి నాగరాజు, సండి రమణయ్య, షేక్ అన్వర్, ప్రభాకర్ నాయుడు, ఎల్లసిరి జగదీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రంధి వర్ధంతి వేడుకలు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణ అభివృద్ధికి తిరుగులేని కృషి చేసిన దివంగత నేత గ్రంధి యానదిశెట్టి చేసిన సేవలు నిరపమానమైనవని పలువురు కొనియాడారు. గ్రంధి రెండో వర్ధంతిని పురస్కరించుకుని ఆయన తనయ ఏఎంసి చైర్ పర్సన్ అలైఖ్య, సివిల్ సప్లై డైరెక్టర్‌గా నియమితులైన మలిశెట్టి వెంకటేశ్వర్లు, బీదా గిరి, అమరా వేదగిరి, జ్యోతి బాబూరావుతోపాటు అందుబాటులో ఉన్న మరికొందరితో కలిసి ట్రంక్ రోడ్ లోని గ్రంధి విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. గ్రంధి జీవితం మొత్తంగా పేద ప్రజలకోసం అంకితం చేశారన్నారు. కావలి అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమన్నారు. పార్టీలకతీతంగా అందించిన సేవలు గ్రంధిని అందరి బందువుగా నిలబెట్టాయన్నారు. ఆయన వారసురాలిగా కొనసాగుతున్న అలైఖ్య కు పార్టీ అండగా ఉంటుందన్నారు. కాగా స్థానికంగా అందుబాటులో లేని కారణంగా ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డీ హాజరు కాలేక పోయారని పార్టీ వర్గాల సమాచారం.

## ఆవాజ్ ఆధ్వర్యంలో మైనార్టీల ర్యాలీ



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ముస్లింమైనారిటీల హక్కుల దినోత్సవం సందర్భంగా గురువారం ఆత్మకూరులో ఆవాజ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఆవాజ్ కమిటీ రాష్ట్ర నాయకులు యస్ధాని ఆధ్వర్యంలో పట్టణంలోని సత్రం సెంటర్ నుండి మున్సిపల్ బస్టాండు వరకు నినాదాలు చేసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆవాజ్ నాయకుడు యస్దాని ప్రసంగించారు. 1992డిసెంబర్18వతేదీన వివిద మైనారిటీ హక్కుల పరిరక్షణ కోసం హక్కులదినోత్సవంగా ప్రకటించారన్నారు. దేశంలో వివిద కులాలకు చెందిన మైనారిటీవర్గీయులు తమ హక్కుల కోపం నిరంతరపోరాటాలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఏ ప్రభుత్వం కూడా వారి అబివృద్ధికి తోడ్పాటు అందించలేదని ఆయన ఆవేదనతో పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు పి.మస్తాన్, ఆత్మకూరు ఆవాజ్‌కమిటీ ప్రతినిధులు ఎస్‌డి.వాయుదుల్లా, ఎస్‌డి.సలామ్, షేక్ మహబూబ్‌బాషా, పి.షరీఫ్, జి.రజాక్, షేక్ అమీర్‌బాషా, షేక్ సంధాని, షేక్ మస్తాన్, షేక్ అన్వర్‌బాషా, ఆసిఫ్, షేక్ రషీద్, షేక్ మున్నా తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థుల ప్రతిభ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండల స్థాయిలో జరిగిన సైన్స్ ఫెయిర్ నందు గురువారం నందవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ పాఠశాల నందు ఎనిమిదవ తరగతి చదువుతున్న పార్ధు, బహరేజ్‌లు తయారుచేసిన మంకీ గన్ ప్రాజెక్టుకు మండల స్థాయిలో ప్రథమ స్థానం లభించినట్లు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలియజేశారు. ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచర్‌గా వ్యవహరించిన సైన్స్ ఉపాధ్యాయులు రామశేషయ్య, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికి, విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

# కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశానికి వైసీపీ డుమ్మా

- క్యాంపు నుంచి నేరుగా సమావేశానికి హాజరైన టీడీపీ సభ్యులు
- మేయర్ స్రవంతి రాజీనామాకు సభ్యులు ఆమోదం
- ఇకనైనా సమావేశాలు ఎక్కువ జరపాలని ప్రతిపాదన
- ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్‌కు పలువురు సభ్యులు అభినందనలు




**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం జరిగిన కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్పొరేటర్లు, గైర్హాజరు కావడ విశేషం. నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో కౌన్సిల్ అత్యవసర సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎక్స్ అఫీషియో సభ్యులు, రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. సమావేశంలో ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. నెల్లూరు నగర పాలక సంస్థ మేయర్‌గా ఉన్న పొట్లూరి స్రవంతి ఈనెల 14వ తేదీన వ్యక్తిగత కారణాలవల్ల తనపదవికి రాజీనామా చేసి రాజీనామా పత్రాన్ని జిల్లా కలెక్టర్ వారికి తన ప్రతినిధుల ద్వారా అందజేశారని తెలిపారు. తదుపరి చేపట్టవలసిన చర్యలపై కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి తీర్మానం జరుపుకునేందుకు ఏర్పాటు చేయాలని సూచిస్తూ నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్‌కు జిల్లా కలెక్టర్ ఆదేశించారని వివరించారు. కావున అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటుచేసి పొట్లూరి స్రవంతి రాజీనామాను కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించిందని రూప్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పలువురు కార్పొరేటర్లు మాట్లాడారు. ఐదో డివిజన్ కార్పొరేటర్ ఓబిలి రవిచంద్ర మాట్లాడుతూ.. మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌లు ఇంకా నగరాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. 14 డివిజన్ కార్పొరేటర్ కర్తం ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. మేయర్ స్రవంతి రాజీనామాను ఆమోదిస్తున్నామని తెలిపారు. 37వ డివిజన్ కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మేయర్ రాజీనామాను ప్రభుత్వం ఆమోదించిందని కౌన్సిల్లో కూడా రాజీనామా ఆమోదించడం జరిగిందన్నారు. 47వ డివిజన్ కార్పొరేటర్ రామకృష్ణ మాట్లాడుతూ.. నాలుగు సంవత్సరాలలో కేవలం ఆరేడు సమావేశాలు మాత్రమే జరిగాయని అన్నారు. ఇక ఉన్న సమయంలో ఎక్కువ కౌన్సిల్ సమావేశాలు జరిగే విధంగా కృషి చేయాలి అన్నారు. డిప్యూటీ మేయర్ తహసిన్ మాట్లాడుతూ.. ఇన్‌చార్జ్ మేయర్ రూప్ కుమార్ యాదవ్ మూడు సార్లు కార్పొరేటర్‌గా గెలిచారని ఈ సందర్భంగా ఆయనను అభినందించారు. ఇన్‌చార్జ్ మేయర్‌గా బాధ్యతలు స్వీకరించిన రూప్ కుమార్ యాదవ్‌ను ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ తహసీన్, కో ఆప్షన్ సభ్యులు, ప్రజా ప్రతినిధులు ఆత్మీయంగా సత్కరించారు. క్యాంపు లో ఉన్న పలువురు తెలుగుదేశం పార్టీ కార్పొరేటర్లు సమావేశానికి నేరుగా కార్పొరేషన్ చేరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్, కౌన్సిల్ కార్యదర్శి శ్రీలక్ష్మి, సిటీ ప్లానర్ హిమబిందు, డిప్యూటీ డైరెక్టర్ మాధురి, ఈఈలు అనిల్, శేషగిరి, రహమత్ జానీ, కో ఆప్షన్ సభ్యులు చాట్ల నరసింహారావు, వహీదా, పలువురు కార్పొరేటర్లు, అన్ని విభాగాల ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి అయ్యప్ప మండల పూజలు



**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు వేదాయపాలెంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో కేరళ సాంప్రదాయ మండల పూజలు గురువారం వారం ఆలయ ప్రాంగణం అంగరంగ వైభవంగా అలంకరించి కేరళ సాంప్రదాయ ఆర్చక తంత్రులు పూజలు నిర్వహించారు తొలుత అయ్యప్ప స్వామికి నిర్మాల్య దర్శనం పాలాభిషేకం, మహాగణపతి హెూమం, దేవాలయ ప్రాంగణమంతా వివిధ సుగంధ పుష్పాలంకరణతో స్వామి వారికి ఉషః పూజ, శ్రీ వేలి ఉత్సవం, కలశపూజ, నవకాభిషేకం, ఉచ్చ పూజ, మహా పుష్పభిషేకం, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం పూలంగి సేవ దర్శనం, మహాదీపారాధన, భగవతి సేవ, శ్రీవేలి ఉత్సవం, పడి కర్పూర దీపం, హరిహరాసనం సేవ జరిగాయి. ఈ సందర్భంగా భగవతి సేవలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పూజ, అన్నదానం కార్యక్రమంకు చింతంరెడ్డి జనార్దన్‌రెడ్డి సునీత దంపతులు, రాత్రి అయ్యప్ప స్వామి భిక్షకు కోలగట్ల రమేశ్ రెడ్డి పద్మ దంపతులు ఉభయకర్తలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమాలు అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య పర్యవేక్షణలో జరిగాయి. కమిటీ సభ్యులు కత్తి మోహన్‌రావు, కేజీ శంకరన్, బొగ్గుల మురళీమోహన్ రెడ్డి, పావలా ప్రసాద్, అశోక్ చంద్ర పలువురు అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# ఈఎస్ఐసీ హాస్పిటల్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించండి

- కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి, యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయకు ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తి
- కార్మికుల సంక్షేమం, భరోసా ఇచ్చేలా ఈఎస్ఐ హాస్పిటల్ నిర్మాణం
- అన్ని అనుమతులు, స్థల సేకరణ పూర్తయ్యాయని వెల్లడి
- హాస్పిటల్ పూర్తయితే వేలాది మంది అసంఘటిత రంగ కార్మికులకు ఎంతో మేలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా పరిధిలో కార్మికుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుకు టెండర్ల ప్రక్రియ వేగవంతం చేయాలని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి.. కేంద్ర కార్మిక, ఉపాధి శాఖ,, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రి మన్సుఖ్ మాండవీయకి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే పలు దఫాలు మంత్రిని కలిసి ఈఎస్ఐ హాస్పిటల్ ఏర్పాటుపై చర్చలు జరిపిన ఎంపీ.. మరోసారి గురువారం ఢిల్లీలోని కేంద్రమంత్రి కార్యాలయంలో మన్సుఖ్ మాండవీయను కలిసి చర్చించారు. హాస్పిటల్, క్వార్టర్స్ నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్మాణానికి సంబంధించి అన్ని అనుమతులను, స్థల పరిశీలన పూర్తయిన వివరాలను మంత్రికి వివరించారు. ఆసుపత్రికి ఇప్పటికే తగిన స్థలాన్ని గుర్తించామని, అదనంగా, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణం కోసం 1 ఎకరా భూమిని కేటాయించినట్లు తెలిపారు. నెల్లూరులో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు వల్ల శ్రామిక వర్గ జనాభాకు, ముఖ్యంగా ఈ ప్రాంతంలో అసంఘటిత రంగంలో పెద్ద సంఖ్యలో పనిచేస్తున్న కార్మికులకు ఒక వరం అవుతుందని వెల్లడించారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని, ఆసుపత్రి, సిబ్బంది క్వార్టర్ల నిర్మాణానికి టెండర్లు పిలిచేందుకు అవసరమైన చర్యలు త్వరగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీ వేమిరెడ్డి విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి హాస్పిటల్ నిర్మాణానికి తగిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## ఇంటింటి సర్వే నిర్వహించి

# మ్యాపింగ్ పూర్తి చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** 117 నెల్లూరు సిటీ నియోజకవర్గ ఈఆర్ఓ వైఓ నందన్ నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో గురువారం ఎన్నికల సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా బూత్ లెవెల్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌లో భాగంగా బూత్ లెవెల్ అధికారులు వారి పోలింగ్ బూత్ ఇంటింటి సర్వేలో భాగంగా మ్యాపింగు, ప్రోజెనీ కచ్చితత్వంగా నిర్వహించాలని ఆదేశించారు. 2002 ఓటర్ లిస్ట్ ప్రకారము ఉన్న పేర్లను ఇంటింటి సర్వే నిర్వహించి మ్యాపింగ్ పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. ఇప్పటివరకు నిర్వహించిన సర్వేలలో మంచి పురోగతి సాధించిన బూత్ లెవెల్ అధికారులు నుంచి సలహాలు తీసుకొని సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఈఆర్ఓ షఫీ మాలిక్, ఎలక్షన్ డిప్యూటీ తాసిల్దార్ ఆనందరావు, సూపరింటెండెంట్ పద్మావతి, సూపర్వైజర్లు, బూత్ లెవెల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బెల్ట్ షాపుల అడ్డాగా మారుతున్న

# తోటపల్లి గూడూరు మండలం?

**అక్రమ మద్యం విక్రయాలపై అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆందోళన**




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గూడూరు సెంటర్, సాలిపేట ప్రాంతాల్లో అక్రమ బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారిక వైన్ షాపుల ద్వారా మాత్రమే జరగాల్సిన మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల ద్వారా యథేచ్ఛగా సాగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బెల్ట్ షాపుల ద్వారా మద్యం పొందాలంటే ఎంఆర్పీకి అదనంగా రూ.50 వరకు వసూలు చేస్తున్నట్లు ప్రజలు చెబుతున్నారు. అధిక ధరలకు మద్యం విక్రయాలు జరుగుతున్నప్పటికీ, దీనిపై సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఈ అక్రమ మద్యం విక్రయాల ప్రభావం సమాజంపై తీవ్రంగా పడుతోందని గ్రామస్తులు అంటున్నారు. ముఖ్యంగా లేబర్ వర్గాలు, యువత, మైనర్ పిల్లలు సైతం మద్యానికి బానిసలవుతూ, తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక సమస్యలు పెరుగుతున్నాయని పేర్కొంటున్నారు. మద్యం మత్తులో యువత గొడవలు, దాడులు, ఇతర నేరాలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. ఇటీవలే సాలిపేటలో మద్యం మత్తులో జరిగిన గొడవలో ఒక వ్యక్తిపై కత్తితో దాడి జరగడం ప్రాంతంలో కలకలం రేపింది. బెల్ట్ షాపులపై ఇప్పటికే ఫిర్యాదులు అందుతున్నా, కిందిస్థాయి అధికారులు మామూలు తనిఖీలకే పరిమితమవుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీంతో అక్రమ వ్యాపారులు మరింత ధైర్యంగా మద్యం విక్రయాలు కొనసాగిస్తున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇకనైనా జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి, పోలీస్, ఎక్సైజ్ శాఖల సమన్వయంతో బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలను అరికట్టకపోతే సమాజంపై దాని ప్రభావం మరింత తీవ్రంగా మారుతుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ



**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** ఏఎస్ పేట మండలం చిరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో పల్స్ పోలియోపై సిబ్బందికి డాక్టర్ బి.జ్యోతి రాణి,శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈనెల 21, నుంచి 23 వరకు జరిగే పల్స్ పోలియో కార్యక్రమం పైన పోలియో కేంద్రంలో విధులు నిర్వహించే సభ్యులకు శిక్షణ ఇచ్చి పలు సూచనలు చేశారు.అనంతరం చిరమణ గ్రామంలో పల్స్ పోలియోపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ షేక్.షఫీ, పీహెచ్ఎన్ సుబ్బలక్ష్మి, హెచ్‌వి రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి, ఏఎన్‌ఎంలు ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, ఎంపీహెచ్‌ఏ తదితరులు పాల్గొన్నారు.